క్లుప్తంగా

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



పెర్కిట్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో రవి కుమార్ అన్నారు. మామిడిపల్లి విజయ్ హైస్కూల్‌లో పాఠశాల స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం ప్రారంభించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై అశోక్, విజయ్ విద్యా సంస్థల చైర్మన్ అమృతలత, హెచ్‌ఎం కవిత, పీఈటీ సురేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దాడి చేయించిన వ్యక్తిని అరెస్టు చేయాలి

ఆర్మూర్‌టౌన్: నందిపేట మండలం తల్వేద గ్రామానికి చెందిన బొమ్మెన పెద్దన్నపై దాడి చేయించిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు మోహన్, ఇన్‌చార్జి మోతె భూమన్న డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్డీవో రాజాగౌడ్‌కు బాధిత కుటుంబీకులు, నాయకులు వినతిపత్రం అందజేశారు. దాడికి కారణమైన సాయిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్నారు. పోలీసులు కేసును పక్కదారి పట్టిస్తే జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేశ్, పోసాని, సుధాకర్, రవీందర్, నర్సింగ్, అనిత పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ఆర్మూర్‌టౌన్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలలో డెంగీ, దోమకాటు వల్ల వ్యాధులను అవగాహన కల్పిస్తూ గోడ ప్రతులను పాఠశాల ఆవరణలో అతికించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సయ్య, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది సంపద్, వెంకటేశ్ పాల్గొన్నారు.

నలందలో ఫాదర్స్ డే వేడుకలు



పెర్కిట్: మామిడిపల్లి నలంద హైస్కూల్‌లో శుక్రవారం ఫాదర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం లక్కారం ప్రసాద్, లక్కారం సాగర్ మాట్లాడుతూ.. పిల్లలకు ఉజ్వల భవిష్యతును అందించడంలో తండ్రి పాత్ర కీలకమన్నారు. అనంతరం పిల్లలు, తండ్రులకు మధ్య ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు అరుందతి, శ్రావణి, నవనీత, మమత, జ్యోతి, అపూర్వ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం

బాల్కొండ: మెండోరా మండల మాజీఎంపీపీ సుకన్య దంపతులను సోన్‌పేట్ జీపీ సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధిని కొనియాడారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

జాగిర్యాల మాజీ ఎంపీటీసీకి..

భీమ్‌గల్: జాగిర్యాల మాజీ ఎంపీటీసీ సుమలత, రాజేశ్వర్ దంపతులను మండలంలోని జాగిర్యాల్, కుప్కల్, సుదర్శన్‌నగర్ తండా, సంతోష్‌నగర్ తండాల పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. ఐదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని కొనియాడారు.

బొప్పాపూర్‌లో..

రుద్రూర్: మండలంలోని బొప్పాపూర్‌లో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులను డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు సన్మానించారు. మాజీ జడ్పీటీసీ నరోజి గంగారాం, మాజీ సర్పంచ్ బాపూజీ సావిత్రిలింగం, మాజీ ఉప సర్పంచ్ పట్ల సురేశ్ తదితరులను సన్మానించారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థికి..

నందిపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన ఆకతి అనే విద్యార్థినిని పూర్వ విద్యార్థులు శుక్రవారం సన్మానించారు. స్టడీ మెటీరియల్ ఖర్చుల కోసం రూ. పదివేలు అందజేశారు. కార్యక్రమంలో సిలిండర్ లింగం, మురళీధర్ గౌడ్, వినోద్, మోహన్, హన్మాండ్లు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీటి నమూనాల సేకరణ

ఎడపల్లి: మండల కేంద్రంతో పాటు బ్రాహ్మణపల్లిలో నీటి నమూనాలను జలజీవన్ పథకంలో భాగంగా కేంద్ర కమిటీ సభ్యుడు సునీల్ గౌడ్ శుక్రవారం సేకరించారు. పలు విషయాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

పింఛన్ కోసం వృద్ధుల అగచాట్లు

- కొందరికి 2 కిలోమీటర్ల దూరం
- పోస్టాఫీస్ వద్ద సౌకర్యాలు కరువు



ఇంటివద్దే పింఛన్ అందించాలని సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న వృద్ధులు(ఫైల్)

వేల్పూర్: మండల కేంద్రంలో పింఛన్ తీసుకోవడం వృద్ధులకు తలకు మించిన భారంగా మారుతోంది. పింఛన్ ద్వారా లభించే ఆసరా దేవుడెరుగు పోస్టాఫీస్ వద్దకు వెళ్లడం, తమ వంతు వరకు ఆగడం ఇబ్బందిగా మారుతోందని వృద్ధులు ఆవేదన చెందుతున్నారు. మండల కేంద్రంలో సుమారు 2 వేలకు పైగా వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, బీడీకార్మికులు, చేనేత, గీతకార్మికుల పింఛన్లు ఉన్నాయి. ఇందులో సుమారు 250 మంది వరకు 75 ఏళ్లు ఉన్న అంగవైకల్యం, నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు ఉన్నారు. స్థానికంగా బీసీ కాలనీకి చెందిన లబ్ధిదారులు పోస్టాఫీస్‌కు వెళ్లాలంటే 2 కిలోమీటర్ల దూరం ఉంటుంది. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు పింఛన్ తీసుకోవాలంటే వారికి ఇంటివారి తోడు కావాలి. ఇంటివారిని తీసుకెళ్లినా తొందరగా పని అయ్యే పరిస్థితి ఉండదు. పోస్టాఫీస్ వద్ద వృద్ధులు కూర్చోడానికి ఎలాంటి సౌకర్యం లేదు. కనీసం నీడ సౌకర్యం కూడా లేకపోవడంతో ఎండకు తట్టుకోలేక వృద్ధులు, వికలాంగులు చుట్టు పక్కల ఉన్న గృహాల ఎదుట వచ్చే నీడలో కూర్చుంటున్నారు. ప్రతి నెలా ఆసరా పింఛన్ తీసుకోడానికి వృద్ధులు భగీరథ ప్రయత్నమే చేయాల్సి వస్తోంది. నడవలేని వారికి, వికలాంగులకు బ్యాంక్ అకౌంట్ ద్వారా లేదా పోస్టల్ సిబ్బంది వారు ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చే ఏర్పాటు చేయాలని వృద్ధులు వాపోతున్నారు. దీనికోసం ఇటీవల వేల్పూర్ పోస్టాఫీస్ ఎదుట మాజీ ఉపసర్పంచ్ పిట్లసత్యం, మాజీ ఎంపీటీసీ మొండి మహేశ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.

ఇంటి వద్దే పింఛన్ అందించాలి



నాకు కాళ్లు సరిగా నడవరాదు. దీంతో పింఛన్ పొందాలంటే కుటుంబ సభ్యులు నాతో పాటే పోస్టాఫీస్ వద్ద ఉండాలి. నా వల్ల ఇంటి వారి పని ఆగిపోతుంది. మాలాంటి వారికి ఇంటి వద్దే పింఛన్ అందిస్తే బాగుంటుంది.

– పసుల లసుంబాయి, వేల్పూర్

కష్టంగా ఉంది



వందల మందిలో పింఛన్ తీసుకోవడం కష్టంగాగా ఉంది. అక్కడ తమ వంతు వచ్చే వరకు ఆగడానికి ఒక్కోసారి శరీరం సహకరించడం లేదు. అధికారులు తమ బాధను గుర్తించి ఇంటి వద్దే పింఛన్ అందించాలి.

– ఆకుల గంగారాం, వేల్పూర్

మోదీతోనే దేశం అన్ని రంగాల్లో ముందంజ



సమావేశంలో మాట్లాడుతున్న అనిల్‌కుమార్

ఆర్మూర్‌టౌన్: ప్రధాని మోదీతోనే దేశం అన్ని రంగాల్లో ముందుకుసాగుతోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 9న రష్యా అత్యున్నత పౌర పురస్కారమైన 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రు ద అపోజిల్'ను రష్యా అధ్యక్షుడు పుతిన్ చేతుల మీదుగా ప్రధాని మోదీ అందుకోవడంపై పార్టీ పట్టణ శాఖ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్కం వేణు, పులి యుగందర్, దొండి ప్రకాశ్, కిరణ్ కుమార్, బాసెట్టి రాజ్‌కుమార్, కెలోత్ పీర్ సింగ్ నాయక్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

సీజ్ చేసిన ఎరువుల విడుదల



రెంజల్: రెంజల్ సహకార సంఘంలో సీజ్ చేసిన 1170 బస్తాల ఎరువులను విడుదల చేయాలని జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రెంజల్ విండో గోదాంను గత నెల 5న మండల వ్యవసాయాధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా లేకపోవడం, బస్తాల్లో వ్యత్యాసం ఉండటంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సొసైటీపై 6ఏ కేసు నమోదు చేసి మిగిలిన 1170 బస్తాల ఎరువులను సీజ్ చేశారు. మర్నాడు విండో సిబ్బంది సీజ్ చేసిన బస్తాలను తాడ్‌బిలోలికి తరలిస్తుండగా వ్యవ సాయాధికారి పట్టుకుని సీజ్ చేశారు. పూర్తి నివేదికను కలెక్టర్‌కు అందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు రెంజల్ సొసైటీకి రూ. 53,330 జరిమానా విధించారు. కార్యదర్శి రాము డీడీ రూపంలో శుక్రవారం చెల్లించడంతో సీజ్ చేసిన ఎరువుల బస్తాలను విడుదల చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు.

దివ్యాంగుల సమస్యలపై స్పందించాలి



మాట్లాడుతున్న ప్రతినిధులు

బోధన్‌రూరల్: దివ్యాంగుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని వికాలంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు యేశాల, జిల్లా ఉపాధ్యక్షులు గైని రాములు డిమాండ్ చేశారు. మండలంలోని పెంటాకుర్దు, పెంటాకుర్దు క్యాంప్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. వికలాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లను అందించాలని కోరారు. అనంతరం నూతన గ్రామ కమిటీను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఈశ్వర్, కార్యదర్శిగా సాయినాథ్, కోశాధికారిగా పద్మ, ఉపాధ్యక్షులుగా హరిప్రియ, సహాయ కార్యదర్శిగా గంగాధర్ పటేల్, కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. సమావేశంలో సాలూర మండల అధ్యక్షుడు నజీర్, లక్ష్మణ్, ఎల్లయ్య, లక్ష్మి, సరస్వతి, అనిత, రాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బోధన్‌రూరల్: విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా రెంజల్, ఎడపల్లి, బోధన్ మండలాల్లోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బోధన్ ట్రాన్స్‌కో ఏడీఈ బెనర్జీ శుక్రవారం పేర్కొన్నారు. బోధన్ మండలంలోని చిన్నమావంది, ఊట్‌పల్లి, ఎడపల్లి మండలంలోని మంగళ్‌పాడ్, ఏఆర్‌పీ క్యాంప్, రెంజల్ మండలంలోని నీల, దండిగట్ట సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 వరకు, బోధన్ పట్టణంలోని ఏకచక్రనగర్ ప్రాంతంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

రైస్‌మిల్లు ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దు



ఫిర్యాదు చేస్తున్న యువకులు

డొంకేశ్వర్: చెరువు ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న పారాబాయిల్డ్ రైస్‌మిల్లుకు అనుమతి ఇవ్వొద్దంటూ డొంకేశ్వర్ మండలం దత్తాపూర్ యువకులు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి సుప్రియను కలిసి ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో దీనిని నిర్మిస్తున్నారని తెలిపారు. ఒకవేళ రైస్‌మిల్లు ఏర్పాటైతే గ్రామానికి కాలుష్యం ఏర్పడి ప్రజలు అనారోగ్యానికి గురవుతారని అన్నారు. రైస్‌మిల్లు ఏర్పాటుకు జీపీ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వద్దని కార్యదర్శిని కోరారు.

కూల్చివేతను అడ్డుకున్న కుటుంబీకులు

నవీపేట: మండలంలోని ఇరిగేషన్ స్థలంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాన్ని తొలగించేందుకు శుక్రవారం వెళ్లిన అధికారులను కుటుంబసభ్యులు అడ్డుకున్నారు. పరదాలను అడ్డుగా ఏర్పాటు చేసుకుని అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని అఫ్రోజ్‌ఖాన్‌కు ఇరిగేషన్ ఏఈ శ్రీధర్, జీపీ కార్యదర్శి నవ్యశ్రీ నోటీసులు జారీ చేశారు. కానీ ఎలాంటి స్పందన లేకపోగా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. దీంతో ఇరిగేషన్ డీఈఈ బలరాం, ఎంపీవో రామకృష్ణ, ఏఈ శ్రీధర్, జీపీ కార్యదర్శులు పరదాలను తొలగించారు. సిబ్బంది సహకారంతో గోడలను తొలగిస్తుండగా అఫ్రోజ్‌ఖాన్ మహిళా కుటుంబీకులు అడ్డుకున్నారు. దీంతో పోలీసు బలగాలతో మళ్లీ వచ్చి తొలగిస్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వమే సరఫరా చేయాలి

వేల్పూర్: పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి అవసరమైన నిత్యావసర వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేయాలని ఎండీఎం రాష్ట్ర కార్యదర్శి టి చక్రపాణి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంఈవో కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించి ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు.

క్షత్రియలో వీడ్కోలు సమావేశం

పెర్కిట్: ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎంబీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కళాశాల కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు దురలవాట్లకు బానిసలు కాకుండా భవిష్యతును ఉజ్వలంగా మార్చుకోవాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్ ఆర్‌కే పాండే, ఎంబీఏ హెచ్‌వోడీ డాక్టర్ సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలం పరిశీలన

ఆర్మూర్‌టౌన్: మండలంలోని చేపూర్ శివారులో గ్రామ దేవతలకు, సబ్‌స్టేషన్ వ్యవసాయ తోటలకు వెళ్లే దారిని గ్రామానికి చెందిన సారంగి విజయ్ రోడ్డునే మూసివేశాడు. కాగా గ్రామస్తుల ఫిర్యాదు మేరకు తహసిల్దార్ గజానన్, ఎస్‌హెచ్‌వో రవి కుమార్ వివాదాస్పద స్థలాన్ని శుక్రవారం సందర్శించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌కే చిన్నారెడ్డి, వీడీసీ అధ్యక్షుడు మేడిపల్లి శ్రీకాంత్, కోశాధికారి రుక్మాజీ, మాజీ ఎంపీటీసీ, జన్నాపల్లి గంగాధర్, మాజీ సర్పంచ్ ఇందూర్ సాయన్న తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

ఊర పండుగకు ముడుపు



బోధన్‌టౌన్: పట్టణంలో ఊర పండుగ నిర్వహించేందుకు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చావిడి వద్ద ముడుపు కట్టారు. అనంతరం మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు బాగారెడ్డి యాదవ్, ప్రధాన కార్యదర్శి జెల్లా సూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 20న ఊర పండుగ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పండుగ జాగ్రత్తగా జరగాలని చావిడి వద్ద ముడుపు కట్టినట్లు పేర్కొన్నారు. కుల సంఘాల పెద్దలు, గ్రామ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

రుద్రూర్: మండలంలోని అంబం(ఆర్)లో పునఃనిర్మాణం చేసిన మందిరంలో శుక్రవారం కట్ట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు జి రాములు, రెంజర్ల గంగారాం, అసం రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ఆర్మూర్‌లో మొక్క నాటుతున్న ఏసీపీ బస్వారెడ్డి



రెంజల్ మండలం బీబీకుంట వద్ద పోలీసులు



బాల్కొండలో మొక్కలు నాటుతున్న అధికారులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పలువురు అధికారులు అన్నారు. ఆర్మూర్, రెంజల్, బాల్కొండ, నవీపేటలో వనమహోత్సవంలో భాగంగా అధికారులు, పోలీసులు శుక్రవారం మొక్కలు నాటారు.

– సాక్షి, నెట్‌వర్క్

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి



నగదు ప్రోత్సాహకం అందిస్తున్న చైర్మన్ రవి

బోధన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని హున్సా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మందర్న రవి అన్నారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని, పరీక్షలో ప్రతిభ కనబర్చాలన్నారు. శుక్రవారం సాలూర మండలంలోని హున్సా జడ్పీహెచ్‌ఎస్‌లో బదిలీపై వెళ్తున్న హెచ్‌ఎం నగేశ్, ఆతిఫ్, శంకర్, వనితను సహకార సంఘం సభ్యులు సన్మానించారు. అనంతరం పదో తరగతిలో 9.8 జీపీఏ సాధించిన నాగేశ్వరిని సన్మానించి రూ. 5 వేల నగదు ప్రోత్సాహకం అందించారు. సహకార సంఘం వైస్ చైర్మన్ వినోద్ రావు, డైరెక్టర్లు గుమ్మడి భూమన్న, మర్కల్ శివకుమార్, మురిగె మాధవరావు, సీఈవో హన్మంత్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఆర్మూర్: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి వి ప్రభాకర్, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి దేవారం డిమాండ్ చేశారు. పట్టంలోని కుమార్ నారాయణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు వాటిని నెరవేర్చక పోవడం తగదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సీపీఐఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 22 నుంచి 29వ తేదీ వరకు మండల, జిల్లా కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నిరసన కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ముత్తెన్న, రాజేశ్వర్, కిషన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

దేవాంగ సంఘం నిర్మాణానికి నిధులు మంజూరు



మంజూరు కాపీని అందజేస్తున్న నాయకులు

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడలో దేవాంగ సంఘం నిర్మాణానికి మంజూరైన రూ. 5 లక్షల ప్రొసీడింగ్ కాపీని కాంగ్రెస్ మండల నాయకులు సంఘ సభ్యులకు శుక్రవారం అందజేశారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సహకారంతో నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గుడాల మోహన్, టక్కరి గంగాధర్, నర్సయ్య, గంగారెడ్డి, మోహన్, నెహ్రూ, భూమన్న, బాబు, దేవాంగ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

దాతల చేయూత అభినందనీయం



బోధన్‌రూరల్: ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థులకు దాతలు చేయూతను అందించడం అభినందనీయమని పీఆర్టీయూ బోధన్ డివిజన్ ఇన్‌చార్జి ఎం శంకర్ అన్నారు. మండలంలోని ఊట్‌పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతలు మల్లికార్జున్, రవి సహకారంతో శుక్రవారం నోట్‌బుక్స్, వాటర్ బాటిళ్లు, పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్ హెచ్‌ఎం సూర్య కుమార్, హెచ్‌ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు కోసమే ఆరోపణలు

బాల్కొండ: తమపై కక్ష సాధింపు కోసమే నడిమి గైని మున్నూరు కాపు సంఘ సభ్యులు ఆరోపణలు చేస్తున్నారని ఆర్మూర్ గైని మున్నూరు కాపు సంఘ సభ్యులు శుక్రవారం అన్నారు. మండల కేంద్రంలోని సర్వే నంబర్ 1403లో ఉన్న 5 గుంటల భూమిని అక్రమంగా పట్టా చేపట్టలేదని పేర్కొన్నారు. పెద్దమ్మ ఆలయం వద్ద ముదిరాజ్‌లకు, ఆర్మూర్ గైని మున్నుకాపు సంఘ సభ్యులకు ఉన్న సమస్యను కావాలనే నడిమి గైని మున్నూరు కాపు సంఘ సభ్యులు గొడవ చేయాలని యత్నిస్తున్నారని అన్నారు. అనంతరం తమకు న్యాయం చేయాలని తహసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు.

డీజిల్ దొంగతనం

రెంజల్: మండల కేంద్రానికి చెందిన రైతు మొగులన్న ట్రాక్టర్ నుంచి గుర్తుతెలియని దుండగులు గురువారం రాత్రి డీజిల్‌ను చోరీ చేశారు. తన ట్రాక్టర్‌తో రైతులకు చెందిన పొలాలను దమ్ము చేయిస్తుండగా రాత్రి కావడంతో ట్రాక్టర్‌ను పొలంలోనే వదిలి ఇంటికి వచ్చారు. ఉదయం ట్రాక్టర్‌లో డీజిల్ లేకపోవడం గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సేవాభావంతో పని చేస్తేనే గుర్తింపు



రెంజల్: ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సేవా భావంతో పని చేస్తేనే ప్రజల గుర్తింపు లభిస్తుందని ఎంఈవో గణేశ్‌రావు పేర్కొన్నారు. దూపల్లి ప్రాథమిక పాఠశాలలో, మండలంలో పని చేసి ఇటీవల బదిలీ అయిన పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి సాయారెడ్డిని దూపల్లి ప్రాథమిక, హైస్కూల్ పాఠశాలల ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సోమలింగంగౌడ్, వెంకటలక్ష్మి, ప్రభాకర్, కృష్ణ, సాయన్న, లక్ష్మీదేవమ్మ, రాజేశ్వర్, సురేశ్, అర్చన, వసంత పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1	డెస్పికబుల్ మీ-4 (తెలుగు) - 11.40, 2.00, 4.20, 6.40, 9.00
స్క్రీన్-2	కల్కి -2898ఏడీ (3డీ తెలుగు) - 10.45, 2.30, 6.15, 10.00
స్క్రీన్-3	కల్కి -2898ఏడీ (తెలుగు) - 10.00, 1.45, 5.30, 9.15
స్క్రీన్-4	కల్కి-2898ఏడీ (తెలుగు) - 11.30, 3.15, 7.00, 10.45

సంక్షిప్తం

నీటి సమస్యను పరిష్కరించాలి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఒకటో వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉందని మున్సిపల్ కమిషనర్ రాజుకు ఎమ్మార్పీఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు ఇందారపు రాజు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

న్యాయవాదుల నిరసన

ఆర్మూర్‌టౌన్: సిద్దిపేట్‌లో న్యాయవాది రవికుమార్ పై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం రెండో రోజు ఆర్మూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు బయట నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, పోడేటి శంకర్, దేవరశెట్టి అరుణ్, తుమ్మ సుకేష్, సురేష్, నరేందర్, శ్రీధర్, కృష్ణంరాజు, కీర్తి సాగర్, దాస్ బాబు, జీజీ రాం, నరేశ్, బాబా గౌడ్, కార్తీక్, సంజీవ్, శ్రీఖర్ పాల్గొన్నారు.

లయన్స్ సేవలను విస్తృతంగా చేపడతాం

ఆర్మూర్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని ఆర్మూర్ క్లబ్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీ రాజ్ అన్నారు. పట్టణంలోని నిజాంసాగర్ కాలువ కట్టపై నివాసం ఉన్న నిరుపేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంబల్ల తిరుపతి, చెన్న రవికుమార్, శశిధర్ రెడ్డి, ద్యాగ ఉదయ్, బైరి శ్రీధర్, విజయానంద్, సతీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల వితరణ

పెర్కిట్: ఆర్మూర్ మండలం మగ్గిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పట్టణంలోని ఇరిగేషన్ డీఈఈ కదురుగంటి భూమన్న శుక్రవారం టై, బెల్టులను వితరణ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హరిత, ఉపాధ్యాయులు గంగాధర్, సురేశ్, మధు పాల్గొన్నారు.

మాటు కాలువ పరిశీలన

నవీపేట: మండలంలోని జన్నెపల్లి గ్రామంలో ఉన్న మాటు కాలువకు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆదేశించడంతో అధికారులు శుక్రవారం కాలువను పరిశీలించారు. ఇరిగేషన్ డీఈఈ బలరామ్, ఏఈ శ్రీధర్, ఆర్‌అండ్‌బీ ఏఈ రఘువీర్ కాలువను పరిశీలించారు. ఆర్‌అండ్‌బీ రోడ్డుపై నిర్మించిన కల్వర్టులో పైపులు వాడడంతో చెత్తాచెదారం పేరుకుపోయిన నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారింది. దీంతో పైపులను తొలగించి, స్లాబ్ వేయాలని ఎమ్మెల్యే సూచించడంతో కల్వర్టును పరిశీలించారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

రుద్రూర్: కోటగిరి లయన్స్ క్లబ్ నూతన కమిటీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసింది. అధ్యక్షుడిగా వై జానకీరావు, కార్యదర్శిగా పత్తి లక్ష్మణ్, కోశాధికారిగా ఎన్ సాయిశ్రీనివాస్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను డిస్ట్రిక్ మాజీ గవర్నర్ బసవేశ్వరరావు సన్మానించి అభినందనలు తెలిపారు.

మెరుగైన సేవలు అందించాలి

ఆర్మూర్‌టౌన్: విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ట్రాన్స్ డీఈ హరిచంద్ అన్నారు. పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో డివిజన్ స్థాయి ఏడీఈ, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మే నెలలో ఉత్తమ ఏడీఈగా ద్వితీయ స్థానం సాధించిన ఏడీఈ శ్రీధర్‌ను, ముప్కాల్ ఏఈ రవిని సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఏడీఈ రాజేశ్వర్, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.